క్లుప్తంగా

ట్రైసైకిళ్ల పంపిణీ



ట్రైసైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

కోట: మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్ వినోద్‌కుమార్‌రెడ్డిని వాసంలో సోమవారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ చేతులు మీదుగా దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. వినోద్‌కుమార్‌రెడ్డి తండ్రి హరనాథ్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చెన్నైకు చెందిన వ్యాపారవేత్త రాజ్‌కుమార్‌రెడ్డి సహకారంతో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణమ్మ, మాజీ సర్పంచ్ రాఘవయ్య, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, పరంధామరెడ్డి, యస్దానీ, చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు



అక్షింతలను పంపిణీ చేస్తున్న వీహెచ్‌పీ నేతలు

గూడూరురూరల్: అయోధ్యలో ఈనెల 22వ తేదీన జరగనున్న శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను సోమవారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని మాళవ్యానగర్‌లో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) నాయకులు మురళీనాయుడు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ కరపత్రం, అయోధ్య మందిరం ఫొటో, అక్షింతలు పంపిణీ చేశామన్నారు. ఈనెల 22వ తేదీన దీపారాధన చేసి, రామనామ జపం జరిపి, అక్షింతలతో శ్రీరాముని ఆశీర్వాదం తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్. నాయకులు కృష్ణంరాజు, వీహెచ్‌పీ నాయకులు రామసుబ్బరాజు, శ్రీనివాసులు, రత్నంరాజు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు బహుమతుల పంపిణీ



సంఘ కాపరిని సత్కరిస్తున్న పీసీసీ సభ్యులు

చిల్లకూరు: క్రిస్మస్ పండుగ రోజున నిర్వహించిన క్రీడలపోటీల్లో విజేతలైన చిన్నారులకు నూతన సంవత్సరం సందర్భంగా బహుమతులు అందజేశారు. కమ్మవారిపాళెంలోని లోగోస్ లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సంఘ కాపరి శరత్‌చంద్ర మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ దేవుని మార్గంలో నడిచి, ఒకరికొకరు సహకారం అందించుకోవాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందజేశారు. తరువాత సంఘ కాపరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌సీసీ, పీసీసీ సభ్యులు పాల్ సురేంద్ర, భాస్కర్, రమణయ్య, డానియేల్, నవీన్ పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న సిస్టర్ వసంతకుమారి

నాయుడుపేటటౌన్: మండలంలోని విన్నమాలలో ఉన్న చర్చి వద్ద సోమవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా చర్చి వ్యవస్థాపకురాలు బీ వసంతకుమారి ఆధ్వర్యంలో పాస్టర్ ప్రేమ్‌కుమార్‌తో కలసి దుస్తులు అందజేశారు. అంతకుముందు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఎస్తేర్ ఆమ్ము, డాక్టర్ విజయ మేరి, శేఖర్‌బాబు, కిషోర్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఏఎల్‌సీ చర్చి నూతన కార్యవర్గ ప్రమాణం



నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేస్తున్న బిషప్ మైకల్ బెన్‌హర్

నాయుడుపేటటౌన్: ఎస్‌ఏఎల్‌సీ చర్చి పీసీసీ నూతన కార్యవర్గ సభ్యులు బిషప్ ఓ మైకల్ బెన్‌హర్ సారథ్యంలో సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. పీసీసీ చైర్మన్ కే మధు, వైస్ చైర్మన్ కే బాబురావు, కార్యదర్శి కేఎంపీ కళాచంద్ర, కోశాధికారి కే సురేష్ వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు, సంఘ యువజన విభాగం చైర్మన్‌గా దీపక్ సీంద్రి, వైస్ చైర్మన్ ఎస్ వికాస్, కార్యదర్శి పీ అనూష, కోశాధికారి కే రీమాఅమితా, సంఘ సభ్యులతో బిషప్ ప్రమాణ స్వీకారం చేయించారు.

భక్తులతో కిక్కిరిసిన పెంచలకోన



రాపూరు: పెంచలకోనలో క్యూలో ఉన్న భక్తులు



రాపూరు: లక్ష్మీనరసింహస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



సూళ్లూరుపేట: విశేషాలంకరణలో చెంగాళమ్మ



గూడూరురూరల్: వాలయానందస్వామి గ్రామోత్సవం

రాపూరు: నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన భక్తులతో కిక్కిరిసింది. పెంచలకోన క్షేత్రంలో ఉన్న పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి, ఆంజనేయస్వామి ఆలయాల్లోని మూలమూర్తులకు తెల్లవారుజామున అభిషేకం, తిరుప్పావై, ప్రత్యేక పుష్పాలంకరణ సేవ చేసి, అనంతరం సర్వదర్శనానికి భక్తులను అనుమతించారు. 10.30 గంటలకు స్వామివారి అలంకారమండపంలో పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి, ఉత్సవ విగ్రహాలకు వివిధ పుష్పాలు ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ దేవదేవేరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు.

భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా రాపూరులోని మహావిష్ణువు, అయ్యప్పస్వామి, వినాయకస్వామి, శివాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయాలు, షిరిడీ సాయిబాబా మందిరాలు, భక్తులతో కిక్కిరిశాయి. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులను దర్శనానికి అనుమతించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మండలంలోని వేపినాపి సమీపంలో ఉన్న అంకాళ పరమేశ్వరీదేవి క్యాలెండర్‌ను సొసైటీ అధ్యక్షుడు పీ వేణుగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలు, క్యాలెండర్‌ను పంపిణీ చేశారు.

చెంగాళమ్మకు ప్రత్యేక పూజలు

సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాళమ్మకు విశేషాలంకరణ చేసి, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న నాగేశ్వరాలయం, వేంకటేశ్వరాలయం వీధిలో ఉన్న రామమూర్తుల దేవస్థానం, షార్ బస్టాండ్ సెంటర్‌లో శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, పాండురంగ స్వామి ఆలయం, సాయినగర్, కేఆర్పీ కాలనీ సమీపంలో ఉన్న సాయిబాబా మందిరాల్లో భక్తులతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరం సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ దగ్గరలో ఉన్న ఆలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు.

వైభవంగా గ్రామోత్సవం

గూడూరురూరల్: పట్టణంలోని సొసైటీ కాలనీలో ఉన్న వాలయానందస్వామి దేవస్థానంలో నూతన సంవత్సరం సందర్భంగా వాలయానందస్వామికి పలు రకాల పుష్పాలతో విశేషాలంకరణ చేశారు. అనంతరం పురవీధుల్లో తప్పెట్లు, మేళతాళాలు, నడుమ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.

పూలంగి సేవలో ముత్యాలమ్మ

చిల్లకూరు: నూతన సంవత్సరం సందర్భంగా తీర ప్రాంతంలోని ముత్యాలమ్మ భక్తులకు పూలంగి సేవ చేశారు. తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ ఆలయంలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి పూలంగి సేవ నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ట్రస్టు బోర్డు చైర్‌పర్సన్ సీ ఇంద్రసేనమ్మ పర్యవేక్షించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అలాగే పలు చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఆలయాల్లో పూజలు

ఓజిలి: మండలంలోని మనమాల, కురుగొండ గ్రామాల్లోని బాబా మందిరాల్లో నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని సాయినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాకు అభిషేకాలు చేసి, హారతులిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. అలాగే కురుగొండ, ఆర్మేనిపాడు అమ్మణ్ణి ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.

దేవతా మూర్తులకు విశేషాలంకరణలు

తడ: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండలంలోని దేవాలయాలు, దేవతా మూర్తులు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తడకండ్రిగలోని చెల్లాతమ్మ ఆలయం, సాయిబాబా మందిరం, భువనేశ్వరి సమేత భావనేశ్వరాలయం, సరిహద్దుల్లోని పన్నంగాడు గ్రామం వద్ద ఉన్న రామాంజనేయ స్వామి ఆలయంతోపాటు గ్రామాల్లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాలు ప్రత్యేక అలంకారాలతో ఆకట్టుకున్నాయి. భక్తులు తెల్లవారుజాము నుంచి ఆలయాలకు చేరుకుని స్వామి వార్లను దర్శించుకున్నారు.

కిటకిటలాడిన ఆలయాలు

సైదాపురం: మండలంలోని సిద్ధలయ్య కోనలో ఉన్న నవనాధులు, నవకోటి, సారంగధర స్వావారికి విశేషాలంకరణ చేశారు. ఉదయం అభిషేకం, అర్చనలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని అన్ని దేవాలయాల్లో పూజలు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా మంచి జరగాలని దేవతామూర్తులను వేడుకున్నారు. సైదాపురంలోని సాయిబాబా, బాలాత్రిపురసుందరీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణారెడ్డిపల్లెలో ఉన్న మహావిష్ణువు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నాయుడుపేటటౌన్: పట్టణంతోపాటు మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయం, పిచ్చిరెడ్డితోపులో విజయగణపతి, వినాయక ఆలయం, అగ్రహారపేట, బ్రాహ్మణవీధి సాయిబాబా మందిరాలు, పాగొట్టం కాలనీ వద్ద ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం, ముగాంబిక, మహాలక్ష్మమ్మ, పోలేరమ్మ, అంకాళమ్మ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాజగోపాలపురంలోని సీతారామాంజనేయస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు జరుపుకున్నారు. మండలంలోని తిమ్మాజికండ్రిగలో దుర్గామల్లేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి, పూజలు చేశారు.

భగవతి మల్లికాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

మండలంలోని ఎంపీ చక్కెర ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న భగవతి మల్లికాంబ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సహస్ర నామాలతో లక్ష విభూది అర్చన పూజలు భక్తుల సారథ్యంలో నిర్వహించారు. అనంతరం అమ్మవారి క్యాలెండర్‌ను నిర్వాహకులు ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఆలయ వ్యవస్థాపకులు ఏ వెంకటసుబ్బయ్య, రామనారాయణ, జీ సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిల్లకూరు: పూలంగి సేవలో ముత్యాలమ్మ



తడ: ప్రత్యేక అలంకారంలో సాయిబాబా



తడ: పూజలందుకుంటున్న చెల్లాతమ్మ



సైదాపురం: స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకులు



నాయుడుపేటటౌన్: క్యాలండర్లను ఆవిష్కరిస్తున్న భక్తులు, నిర్వాహకులు

జగనన్నే మళ్లీ రావాలి



కేక్ కట్ చేస్తున్న చెంచు రాఘవరెడ్డి

కోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని కోట మండలంలోని కర్లపూడిలోని ఆలయంలో వైఎస్సార్ సీపీ నేతలు సోమవారం పూజలు చేశారు. సర్పంచ్ ఎస్ రాజ్యలక్ష్మి, సిద్ధవరం సొసైటీ మాజీ చైర్మన్ చెంచురాఘవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు గ్రామంలో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సన్నారెడ్డి రమేష్‌రెడ్డి, సురేంద్ర, ఉప సర్పంచ్ తిరుపాలయ్య పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

కోట: బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కోటలోని పార్టీ కార్యాలయంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. దివంగత డాక్టర్ సారంగం విజయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు రమేష్‌బాబు నార్త్ గిరిజన కాలనీవాసులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పనబాక కోటేశ్వరరావు, అంబరీష, వాసు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు

కోట: మండలంలోని చిట్టేడు వద్ద తాటిచెరువులో గల్లంతైన వ్యక్తి కోసం సోమవారం ముమ్మరంగా గాలింపు చేపట్టారు. అధికారుల కథనం మేరకు.. చిట్టేడుకు చెందిన మనిమేల సుబ్రమణ్యం(57) ఆదివారం పశువులు తోలుకుని చెరువు వద్దకు వెళ్లి, నీటిలో దిగి గల్లంతయ్యాడు. ఎంతకీ ఆయన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో చెరువులో గాలింపు చేపట్టిన ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. చెరువులో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో అధికారుల పర్యవేక్షణలో ముమ్మరంగా చెరువు పరిసరాల్లో గాలింపు చేపట్టారు. బోటు సహాయంతో చెరువులో గాలింపు చేపడుతున్నట్లు ఎస్‌ఎఫ్‌ఓ హరీష్ తెలిపారు.

పాత కక్షలతో దాడి

చిల్లకూరు: మండలంలోని నాంచారమ్మపేటలో సోమవారం జరిగిన దాడి ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. నాంచారమ్మపేటకు చెందిన దుంపల రవిచంద్ర, శనగా మదన్‌కుమార్ మధ్య పాత కక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించుకునే సందర్భంగా జరిగిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో మదన్‌కుమార్‌పై రవిచంద్ర దాడికి పాల్పడడంతో మదన్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రుడిని నెల్లూరులో ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అంజిరెడ్డి తెలిపారు.

అమృత్ భారత్ రైలుకు గూడూరులో ఘనస్వాగతం



గూడూరు రైల్వేస్టేషన్‌లో అమృత్ భారత్ రైలుకు స్వాగతం పలుకుతున్న రైల్వే అధికారులు

గూడూరురూరల్: మల్దాటౌన్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు సోమవారం గూడూరు రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా రైల్వే అధికారులు, బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రైల్వేస్టేషన్‌లో అమృత్ భారత్ రైలుకు డీఆర్‌యూసీసీ సభ్యుడు మయూరి శ్యామ్ యాదవ్, స్టేషన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్ సూపరింటెండెంట్ వేంకటేశ్వరావు మాట్లాడుతూ వందే భారత్ రైలులాగే అమృత్‌భారత్ రైలును కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన అంశాల్లో ఇవి కూడా ఉన్నాయని తెలిపారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు గూడూరులో స్టాపింగ్ ఉందని, ఏయే రోజుల్లో అందుబాటులో ఉంటుందన్న వివరాలను త్వరలో వివరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కమర్షియల్ బుకింగ్ అధికారి ఆరేటి వెంకటేశ్వరరావు, డాక్టర్ సుందరకుమార్, బీజేపీ నాయకులు బాలకృష్ణమనాయుడు, ప్రకాష్ నాయుడు, చెంచురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన భద్రత

నాయుడుపేటటౌన్: నూతన సంవత్సర సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. నాయుడుపేట, సూళ్లూరుపేటతోపాటు ఆరు మండలాల్లో సీఐలతోపాటు ఎస్‌ఐలు ఆయా స్టేషన్ల పరిధిలో ఆదివారం రాత్రి నుంచి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.

కండలేరులో 13.008 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 13.008 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5 , మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేదురుమల్లికి శుభాకాంక్షల వెల్లువ



నేదురుమల్లి నివాసంలో కేక్ కట్ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం(వెంకటగిరి): నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. నేదురుమల్లి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత నేదురుమల్లి నివాసంలో వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్ టీగణేష్‌రెడ్డి, జిల్లా సంయుక్త సహాయ కర్యదర్శి సీ హరికృష్ణ ఏర్పాటు చేసిన కేక్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు మధ్య కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లతోపాటు వెంకటగిరి రూరల్, బాలాయపల్లె, డక్కిలి, రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, అధికారులు అధిక సంఖ్యలో నేదురుమల్లి నివాసం వద్దకు చేరుకుని శాలువలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి, పండ్లు, మొక్కలు, చిత్రపటాలను నేదురుమల్లికి బహూకరిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం



గూడూరురూరల్: ఎమ్మెల్యే వరప్రసాద్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ గురవయ్య

వాకాడు: రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వాకాడులోని ఆయన నివాసంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పలు శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన్ని కలిసి కేక్‌లు కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

సైదాపురం: మండలంలో సోమవారం ఘనంగా నూతన సంవత్సరం వేడుకలను జరుపుకున్నారు. వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లాకు సైదాపురం మండల నేతలు తరలివెళ్లి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీ ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జీ శ్రీనివాసులురాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు జీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ న్యూఇయర్..

వెంకటగిరిరూరల్: పట్టణంలో సోమవారం నూతన ఆంగ్లసంవత్సరాది వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం అర్ధరాత్రి నుంచి హ్యాపీన్యూయర్ వేడుకలు యువత ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకుని బాణ సంచా పేల్చి, కేక్‌లు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.

సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

గూడూరురూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. గూడూరులోని సొసైటీ కాలనీలోని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు నివాసంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, నాయకులు నాగులు, గిరిబాబు, నరసయ్య, మురళి, రాఘవరెడ్డి, ఎంపీపీ గురవయ్య, కే సునీల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య, ఏఎంసీ చైర్‌పర్సన్ ఓ యమునమ్మ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ నేతలు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బాలసదన్‌లో..

కోట: బాలసదన్ చిన్నారుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందని వాకాడు సీఐ హరికృష్ణ తెలిపారు. స్థానిక బాలసదన్‌లో పోలీసులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులకు కేక్ పంచి పెట్టారు.

నూతన వేడుకలు

పెళ్లకూరు: మండలంలో వివిధ ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు, యువతీ, యువకులు వివిధ వర్గాల ప్రజలు సోమవారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, పార్టీ మండల అధ్యక్షుడు ఓ వెంకటరత్నం ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి నివాసానికి వెళ్లి, ఆయన్ని ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



వాకాడు: కేక్ కట్ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



గూడూరు రూరల్: ఎల్లసిరికి శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ కమిటీ సభ్యులు



పెళ్లకూరు: కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని సన్మానిస్తున్న నేతలు

పేదల అభ్యున్నతే జగనన్న ధ్యేయం



నాయుడుపేటటౌన్: కేక్ కట్ చేసి, నేతలకు తినిపిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: పేద బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పలు పథకాలు అమలు చేసి, పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద సోమవారం పోలేరమ్మ ఆలయ కమిటి చైర్మన్ జీ సిద్ధయ్య, భరత్ ఆధ్వర్యంలో పార్టీ జెండా నమూనాతో ఉన్న భారీ కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యేతోపాటు వైఎస్సార్ సీపీ నేతలు టీ సుబ్రహ్మణ్యం రెడ్డి, పీ హరినాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక తదితరులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పోలేరమ్మకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కే చెంచయ్య మొదలియార్, పార్టీ నాయకులు కే జయరామయ్య, డీ రాజశేఖర్ రెడ్డి, చంద్రారెడ్డి, డీ రవి, పీ నాగార్జున, ఎస్ సురేష్‌రెడ్డి, షేక్ రహమతూల్లా ,ఎస్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిలివేటికి శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యంరెడ్డి, జిల్లా కార్యాదర్శి ఓ కిషోర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్ రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, ఈ రత్నశ్రీ, మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక, వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, వివిధ శాఖల అధికారులు, కమిషనర్ శ్రీనివాసరావు, డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, సీఐలు నరసింహరావు, వైవీ సోమయ్య ఎమ్మెల్యేకు శుభాకాంక్షలను తెలిపారు.



ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య దంపతులను సత్కరిస్తున్న బాలచంద్రారెడ్డి, శ్రీనివాసరావు

చెంగాళమ్మ సేవలో ఎమ్మెల్యే కిలివేటి దంపతులు

సూళ్లూరుపేట: నూతన సంవత్సరాది సందర్భంగా సోమవారం చెంగాళమ్మ పరమేశ్వరిని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య దంపతులు దర్శించుకుని, పూజలు చేశారు. అలాగే ప్రముఖ కాంట్రాక్టర్ కే గంగాప్రసాద్ కోమలి, మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్‌రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి చైర్మన్ డీ బాలచంద్రారెడ్డి, ఈఓ శ్రీనివాసరావు సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. పాలకమండలి సభ్యులు వీ దినేష్‌కుమార్, ఎం పద్మజ, బీ సునీత, నాగమణి, కే సురేష్‌బాబు, ఓ బాల సత్యనారాయణ, పీ మారమ్మ పాల్గొన్నారు.